


# సమ్మా నిత్యకళ్యాణమ్మ

రామనాథం కంపార్టుమెంటు బయట కిటికీవద్ద నిల్చున్నాడు. సీత సీటులో సర్దుకొనికూర్చుంది.

భార్యను పుట్టింటికి పంపుతున్నందుకు అతనిలో ఎలాంటి విచారంలేదు. మీదు మిక్కిలి అతను ఆనందంగా ఉన్నాడు. అంటే అతనికి భార్యమీద ఎలాంటి అభిమానం లేదని మాత్రం కాదు. సీతను అతను అపురూపంగా చూసుకుంటాడు. ఆమెను ఒక్కక్షణం విడిచి ఉండలేడు. ఆ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటారు.

సీతకు ఇప్పుడు పుట్టింటికి వెళ్ళడం ఎంత మాత్రం ఇష్టంలేదు.

సీత భర్తతో ఏదో చెప్పాలని "ఏమండీ!" అంది.

"సీతా! నువ్వు అరిగిపోయిన రికార్డులాగ నాకు మాటిమాటికి జాగ్రత్తలు చెప్పవలసిన అవసరంలేదు. హోటలు భోజనం నాకు పడుతుందో పడదో; స్వయంపాకం చేసుకోవాలో మానాలో నాకు తెలుసు. సినిమాలకు, క్లబ్బులకు పోయి రాత్రిళ్ళు నిద్ర పాడు చేసుకోవాలో మానాలో నాకు తెలుసు. ఛీ! ఎంత సేపూ నువ్వు ఇంతే ఆలోచిస్తూవుంటావా? నేనేం చిన్నపిల్లనాడినా నాకు జాగ్రత్తలు చెప్పడానికి?"

"అది కాదండి! అన్నిరోజులు మిమ్మల్ని వదిలి ఒంటరిగా పుట్టింటిలో ఎలాగుంటాను? మా వాళ్ళు ఏమనుకుంటారు? అసలే మీకు హోటలు మెతుకులు పడవు. వంటా చేసుకోలేరు. నేను లేకపోతే మీరు ఇల్లు పట్టించుకుంటారా? ఆరోగ్యం పాడవదూ? వారం పదిరోజుల్లో వచ్చేస్తాను. ఊ! వచ్చేయనా?!" అంది.

"అదిగో! మళ్ళీ అదే మాట! అసలు నిన్నెందుకు పంపుతున్నాను? నా పథకం నీకు చెప్పానే?" అన్నాడు చిరాగ్గా.

రామనాథం బుర్రలో ఒక పాడు ఆలోచన ప్రవేశించింది. పెళ్ళి అయిన ఈ నాలుగేళ్ళలోనూ అతను భార్యను విడిచి వుండలేదు. ఇప్పుడు సమయం సందర్భం లేకున్నా భార్యకు ఇష్టం లేకున్నా పుట్టింటికని బండి ఎక్కించాడు.

సీత మామూలుగా అయితే ఇష్టపడేదే! పుట్టింటికి వెళ్ళడానికి ఏ ఆడపిల్ల ఆశపడదు? అయితే భర్త బుర్రలో రేగిన ఆ పాడు కోరిక వలననే ఆమె అయిష్టత చూపింది.

* * *

వెంకటాచలం పెళ్ళి చేసుకున్నా బ్రహ్మచారిగానే బ్రతుకుతున్నాడు. అతని భార్య ఏడాదిలో పది నెలలు పుట్టింటిలోనే ఉంటుంది.

ఈ మధ్యనే టీ. వి. కొన్నాడు. ఇంతకుముందు గోద్రేజ్ ఆల్మారా, సోఫాసెట్ కొన్నాడు. ఒకదాని వెంట అతను వేరొకటి కొంటూవుంటే అందరికి ఆశ్చర్యం కలిగేది. వెంకటాచలానికేమైనా పెద్ద వుద్యోగమా? పై రాబడులేమైనా ఉన్నాయా? ఊహు! మరి...

రామనాథానికి సందేహం కలిగింది.

"ఓస్! ఇందులో ఏముంది? మా ఆవిడను నాలుగు నెలలు పుట్టింటికి పంపేస్తాను. ఈ నాలుగు నెలలూ ఈ స్నేహితుడింటా ఆ స్నేహితుడింటా భోజనం టిఫిన్లూ, వారాల్లాగే అనుకో. స్నేహితుల ఖర్చులమీదే సినిమాలు. ఇంటి అద్దె, చాకలి మంగలి ఖర్చులు తప్పితే మరో ఖర్చు లేదు. ఇలా ఆదా చేసి ఏమైనా కొనగలం" అంటూ వెంకటాచలం రామనాథం సందేహం నివృత్తి చేసాడు.

వెంకటాచలం తన ఇంటిలో వారం పది రోజుల కొకమారు భోజనం చేయడం రామనాథానికి గుర్తుకొచ్చింది.

అప్పుడే రామనాథం బుర్రలో ఈ పాడు ఆలోచన ప్రవేశించింది. తనకూ స్నేహితులేం తక్కువ కాదు. మూడు నెలలంటే ఎంత? తొంభై రోజులు ... అంటే నూటఎనభై పూటలు. ఇంటి అద్దె నూరు రూపాయలు. పై ఖర్చులు మరో పాతిక. అంటే కనీసం నెలకు వెయ్యి రూపాయలు పైనే మిగులుతాయి.

* * *

"టీ.వీ. కొనాలనుకున్న అందరు భర్తలూ మీలాగ భార్యలను పుట్టిళ్ళకు తోలేస్తున్నారా? నేను మాత్రం మూడునెలలు ఉండలేను" అంది లాలనగా.

"ఆ పప్పులేం ఉడకవు. నా ప్రణాళిక అమలు జరగాల్సిందే" అన్నాడు. అంతేకాదు ఆ నెల దిన వెచ్చాలు కొనలేదు. 'మా ఆవిడ పుట్టింటి కెళ్తున్నాది. పాలు రేపట్నించి అక్కరలేదు' అని పాలవాడికి చెప్పాడు.

సీత మరి విధిలేక బయలుదేరింది.

* * *

రైలు కూతవేసి బయలుదేరింది.

పెట్టెలోనుండి సీతా, ప్లాట్‌ఫారం మీదనుండి రామనాథం చేతులూపారు కనుపించినంత మేర.

'అమ్మయ్య! ఇంక టీ. వి. వచ్చేసినట్లే!' అనుకున్నాడు రామనాథం. తను చేయవలసిన పొదుపును దృష్టిలో వుంచుకొని కాలి నడకనే ఇంటికి బయలుదేరాడు. రామనాథం హుషారుగా వున్నాడు టీ. వి. జేబులో ఇమిడిపోయినట్లే భావించుకున్నాడు.

తన వీధి మొదలుకి వచ్చేసరికి ఇంటి గుమ్మం దగ్గర చంకలో బిడ్డతో ఒక ఆడశాల్తీ. పక్కనే పెట్టా బెడ్డింగు కనుపించాయి.

'ఏమిటి? సీత రైలు దిగి తనకంటే ముందే ఇంటికి వచ్చేసిందా?' అనుమానం కలిగింది.

'ఉహు! అసంభవం. రైలు స్పీడు అందుకునే వరకు తను ప్లాట్ ఫారంమీదనే వున్నాడు.'

ఆమె సీత కాదు. వెంట ముగ్గురు బిడ్డలున్నారు. వేరే స్త్రీ.

ఎవరా అని ఆలోచిస్తూ వుంటే...

"హలో... రామం!" అంటూ బుజంమీద ఛెళ్ళున దెబ్బ.

"ఓరీ... నీ... నీవా... గిరీ!" అన్నాడు రామనాథం. గిరి బుజంమీద వేసిన చరుపుకన్నా వాడు ఇలా అకస్మాత్తుగా రావడం బాధ కలిగించింది.

గిరీ, రామం పాత స్నేహితులు. ఒకే కాలేజీలో నాలుగేళ్ళు కలసి చదువుకున్నారు.

"బాగున్నావా? ఏమిటి ఇంటికి తాళం వేసావు? భార్యా పిల్లలూ ఏరీ?"

"అదా! సీతా – పాపా పుట్టింటికి వెళ్ళారు. ఇప్పుడే రైలెక్కించి వస్తున్నాను."


"సమయానికి వాళ్ళు లేరే...? అందర్నీ చూడాలని ఆశపడి వచ్చాము."

"మీరు వస్తున్నట్లు ముందుగా తెలిసివుంటే ప్రయాణం వాయిదా వేసి వుండేవాడిని. ఎంతో ఆశపడి వచ్చిన చెల్లెమ్మకు నిరాశే!" అన్నాడు.

"అన్నయ్యగారూ! మమ్మల్ని ఇలాగే బయట నుంచే సాగనంపేస్తారా? ఇంటి తలుపులు తీయరా? ఇప్పటికే ఇరుగుపొరుగులు అదోలా చూస్తున్నారు" అంది ఆమె.

"రామం! ఈమె నా భార్య రమణి. రమణీ! ఇతనే రామనాథం. నా క్లోజ్ ఫ్రెండు అని ఎప్పుడూ చెప్తూ వుంటాను గా!" అంటూ






పరిచయాలు చేసాడు. వరుసగా ముగ్గురు పిల్లల పేర్లూ చెప్పాడు. అయితే రామనాథం వినలేదు.

తాళం తీసాడు. వారి సామానులు ఇంటిలోనికి సాయం పట్టాడు. బాత్‌రూం చూపెట్టాడు.

అన్నయ్యగారు! మా ఆయన ఇంటర్వ్యూకి వస్తూవుంటే, మీరెలాగూ ఇక్కడ వున్నారు. మీ అందర్నీ చూసినట్లు వుంటుందని, ఇక్కడి స్థల విశేషాలు చూడవచ్చునని బయలుదేరాను. వదినగారు లేకపోతేనేం మేం నాలుగురోజులుండే వెళ్తాం'' అంది రమణి.

రామనాథం గొంతుకలో పచ్చివెలక్కాయ పడింది. ఇంటికి రాక రాక వచ్చిన స్నేహితుడ్ని ఎలా వెళ్ళిపొమనగలడు? సభ్యత కోసం ''నానికేం భాగ్యం'' అన్నాడు.

''వంట యిల్లు ఎటు? పాలున్నాయా? కాఫీ పెడతాను'' అంది రమణి.

''ఇంట్లో పాలులేవే?'' అన్నాడు.

''ఒరేయ్! తెల్లవారుజామున ఏదో అర్థాన్నవు స్టేషనులో వేడినీళ్ళలాంటి కాఫీ త్రాగాము. ఉదయాన్నే చిక్కటి కాఫీ త్రాగకపోతే ప్రాణం పోయినట్లు వుంటుంది. ఇది అడవి కాదు ... ఊరే కదా? వీధి చివర ఒక కాఫీ హోటలుంది. ఓ చెంబు ఇలా పారెయ్ పాలు నేను తెస్తాను'' అన్నాడు గిరి.

''నీకెందుకా శ్రమ నేను తెస్తాను. ఈలోగా నువ్వు కాళ్ళూ చేతులూ కడుక్కో'' అన్నాడు రామనాథం.

''టీవీ ఇంట్లో వుందా? పిల్లలు కాఫీ త్రాగరు. లేకపోతే అదీ ఒక బాటిల్ తెండి'' పురమాయించింది రమణి.

'హత విధీ' అనుకున్నాడు రామనాథం.

* * *

''ఏమిటండీ! మీ భార్యతోపాటు దినవెచ్చాలూ పంపించివేసారా? అన్ని డబ్బాలూ ఖాళీయే. మాకు హోటలు నుంచి కేరియరు తెప్పించాలనుకుంటే నేను చెప్పేది లేదు. మీ ఆవిడలా కాకపోయినా వండిపెట్టగలను; నాలుగు సామానులూ తెచ్చి పడేసే!'' అంది రమణి.

రామనాథం మారు మాట్లాడకుండా సామానులు తెచ్చి పడేసాడు.

* * *

''పాలవాడిని పాలు పొయ్యడం మానేయ మన్నారుటగా! మేం వున్నన్నాళ్ళూ వాడుకగా ఇచ్చి వెళ్ళమన్నాను. మీకు పాయసం అంటే ఎంతో ఇష్టమని మావారన్నారు. అందుకే ఒక లీటరు ఎక్కువ పోయించుకొని పాయసం చేసాను. వీధి చివర మీ వాడిక కొట్లోంచి జీడిపప్పూ, ఏలకులూ, కిస్మిస్‌లూ తెప్పించాను. ఎంతో అవలేదులెండి. ఇంతకూ పాయసం ఎలాగుంది? మావారికి నేనేది చేసినా రుచిగా వుండదు'' అంది రమణి.

ఆమె మాటకారితనానికి ఒకవంక ఆశ్చర్య పోతున్నా ఆమె చొరవకు కోపం కూడా వచ్చింది రామనాథానికి.

''పాయసం బ్రహ్మాండంగా వుంది'' అన్నాడు. నిజానికి పాయసం బాగానే వుంది. పాలూ, జీడిపప్పూ, ఏలకులు, కిస్మిస్ దట్టంగా వేస్తే ఎందుకు బాగుండదు. గిరి భోజనం చేస్తున్న వాలకం చూసి ఆమె కాంప్లిమెంటు సరికాదని అనుకున్నాడు.

ఈ నెల కిరాణా బిల్లు ఎంత వస్తుంది? పాలవాడికి ఎంత ఇవ్వవలసి వుంటుంది?

రామనాథాన్ని వేధించుతున్న ప్రశ్నలు.

మూడోవ రోజున గిరి ఇంటర్వ్యూ. ఆనాడు రామనాథం సెలవు పెట్టాడు. సిటీబస్సులో అయితే గిరి డ్రెస్ మాసిపోతుందని ఇద్దరూ టాక్సీలో పది కిలోమీటర్ల దూరంలో వున్న ఇండస్ట్రియల్ ఎస్టేటుకి వెళ్ళారు.

* * *

వాళ్ళొచ్చి పది రోజులైంది.

మరో నాలుగు రోజులు సెలవు – బేంకు బాలన్సు అయిదు వందలు కరిగిపోయాయి. గిరికి చుట్టుపక్కల ప్రకృతి దృశ్యాలు, వింతలూ చూపెట్టాడు.

ఇంతవరకు రామనాథానికి తన పథకం అమలు పరచడానికి అవకాశం కలగలేదు. వీళ్ళు ఇంకా ఎన్నాళ్ళు వుంటారో? వాళ్ళు చెప్పిన నాలుగు రోజులు అంటే ఎంత?

సీత వుంటే ఖర్చు ఇంతగా వుండేదా? రమణిని వంటింటి దరికి చేరనిచ్చేదా?

రామనాథానికి ఇంటిలోనూ, ఆఫీసులోనూ ఇదే దిగులు.

ఒకరోజు సాయంత్రం ఆఫీసునుంచి రాగానే రమణి మైసూర్‌పాక్ అందించింది. గిరి దిగులుగా కూర్చున్నాడు.

''అన్నయ్యగారు! ఒకమారు మా ఇంటికి చుట్టాలు వచ్చారు, మేం మీ యింటికి వచ్చినట్లే!'' అంది.

రమణి కలుపుగోలుగా మాట్లాడుతుంది. స్వంత చెల్లెళ్ళు లేని రామనాథానికి ఆమె, ఆమె మాటలూ చేతలూ ఆనందంగానే వుంటాయి.

''వాళ్ళ అబ్బాయి పెద్ద అల్లరివాడు'' అంది.

''మీ పిల్లలు మాత్రం బుద్ధిమంతులు'' అన్నాడు రామనాథం.

''ఆ కుర్రవాడు ఆడుతూ పాడుతూ నా వీణ విరక్కొట్టాడు.''

''అరె!'' అన్నాడు.

''అతని తండ్రి ''ఒరేయ్ గిరీ! వీణ విరిగి పోయినందుకు నాకు బాధగా వుంది. దాని ఖరీదు ఎంతేమిటి? చెప్పు. ఇంటికి వెళ్ళగానే పంపిస్తాను' అన్నాడు. అన్నయ్యగారు! ఏదో ప్రమాదవశాత్తు పిల్లవాడి ద్వారా విరిగిపోయిన వీణ ఖరీదు స్నేహితుల దగ్గర తీసుకోవడం భావ్యమా?''

'ఏం వాడు చేయగాలేనిది, పుచ్చుకోవడం న్యాయంకాదా? నాలుగువందల ఖరీదుచేసే వీణ మళ్ళీ కొనగలిగేమా?'' అన్నాడు కోపంగా గిరి.

''ఏమో బాబూ! దాని ఖరీదు వాళ్ళ దగ్గర నుంచి పుచ్చుకోవడం సభ్యతకాదు. అందుకే పుచ్చుకో లేదు. నేను చేసింది రైటంటారా కాదా?'' రామనాథాన్ని అడిగింది.

''ఔను లెండి! పొరపాటున విరిగిపోయిన వస్తువు ఖరీదు స్నేహితుల దగ్గర పుచ్చుకోవడం న్యాయంకాదు. మీది ఎంతటి ఉదార బుద్ధో అర్థమౌతున్నాది'' అన్నాడు.

''వినండి, అన్నయ్యగారి అభిప్రాయం.''

''ఒరేయ్! దాని మాటలకేం. అసలు సంగతే మిటంటే ఇవాళ మా బాబూ, పాపా బంతి ఆడుతూ మీ రేడియో పాడుచేసారు. దాని అస్తిపంజరం చూస్తే అప్పుడు నేను వీణ విరిగిపోయినప్పుడు అనుభవించిన బాధను అర్థం చేసుకోగలవు. సభ్యత అనే ముసుగుతో మాలాగ ప్రవర్తించకు. దాని ఖరీదు చెప్పు. నష్టపరిహారం ఇస్తాను'' అన్నాడు సీరియస్‌గా.

రామనాథం గుండెల్లో గుభేలుమంది.

భార్య అపురూపంగా కొనుక్కున్న అయిదు వందల రేడియో విరిగిపోయిందా?!

# ప్రశ్నావళి

## కె. రామలక్ష్మి

### బి. వి. డి. డి. — అరసవల్లి

సహజంగా, మానసికంగా బలహీనుడైన మానవుడు నీతిని వదిలి సుఖానికే ప్రాముఖ్యం యిస్తున్నాడు. ఎందుకని ?

★ నీతిగా బ్రతకడం - కష్టం కనుక.

### కె. వి. — అనంతపురం

ముప్ఫయి సంవత్సరాల నుంచి ప్రశ్నలకు జవాబులిస్తున్నారు కదా ? మీకు ...

★ నా సాహిత్య జీవితానిదే యీడ్చి తంతే — ముప్ఫయ్యేళ్ళు !

### సిహెచ్. ఎన్. — నిడదవోలు

ప్రతి సినిమాలోనూ భార్యాభర్తలు విడిపోయి విడాకులు పుచ్చుకుంటారు. తరువాత కలుసుకుంటారు. అది జీవితంలో జరగదే.

★ అది అవాస్తవం. అల్లిన కథ. ఇది జీవితం — వ్యక్తుల బ్రతుకు.

### బి. వి. ఆర్. ఎమ్. — హైదరాబాదు

ఏ ఎండకా గొడుగుపట్టే వారికంటే ముక్కుకు సూటిగాపోయే మీలాంటి వారికే శత్రువులు ఎక్కువ. ఎందుకంటారు ?

★ ఎందుకేమిటి ? ఏ ఎండకా గొడుగు పట్టను కనుక. అసలెవరికీ నేను గొడుగే పట్టను.

### జి. ఎస్. ఆర్.— చిత్తూరు

నన్ను ఒక అమ్మాయి ప్రేమిస్తోంది. నాకు ముందే పెళ్ళి అయిందని తెలిసే ప్రేమిస్తోంది. కాని నేను అమర ప్రేమగానే వుంచాను. ఆ అమ్మాయిని, ఎవరినేవా పెళ్ళి చేసుకోమంటున్నాను. చేసుకోనంటూంది.

★ ఆమెదీ అమరప్రేమనే అనుకుంటుందేమో. ఈ రోజుల్లో పెళ్ళాం పిల్లలతో ఉన్నవాడిని ప్రేమించడం ఫ్యాషను కాబోలు ! అంతేగాని సాటి ఆడదాని కొంప కూలుస్తున్నామన్న సంగతి మరిచిపోతున్నారు.

### కె. వి. — కాశీబుగ్గ

నాకు బాగా తెలిసిన అమ్మాయి కన్పిస్తే ఏమిటి ఇక్కడ వున్నారు ? అని పలకరించాను. ఏం మీకెందుకూ ? అంది. నేను అడగడం తప్పా ?

★ కాదు. కాని సభ్యత తెలియని మనిషిని అడిగారు ! కొందరు పుల్లవిరుపుగా మాట్లాడ్డం — తెలివిగా మాట్లాడ్డం అనుకుంటూ వుంటారు. మీరు వారిని అపార్థం చేసుకోకండి.

### ఎస్. ఎస్. — హైద్రాబాదు

కుల మత భేదాలుండకూడదని ప్రచారం చేస్తూనే — ఇళ్ళు తమ కులంవారికే— యిస్తామనడం ఏమిటి ?

★ స్వంత యింటిని ఇష్టమైనవారికి అద్దెకిచ్చుకునే హక్కు — యజమానికి వుంటుంది కదా ? మీరు కావాలంటే కులం పేరిట విచక్షణ చూపుతున్నారని కేసు వేయండి. కాని ఒక్కటి వాజ్యం వెయ్యేళ్ళు — సాగుతునే వుంటుంది !

### ఎ. ఎస్. ఎమ్. ఆర్. — తిరుపతి

దేశం నాశనం కావడం నీలాంటి లుచ్ఛాలవలననే అని నా దృఢ విశ్వాసం కాదనే ధైర్యం నీకుందా ? నో. నెవ్వర్.

★ వుంది ! కాదనే ధైర్యం వుంది. కాని దేశాన్ని నాశనం చేసేటంత శక్తి నాకుందా అన్నదే అనుమానం. అయినా - మీలాంటి 'సభ్య' వ్యక్తులున్నారు కదా దేశాన్ని రక్షించడానికి రావుగారూ !

### సి. బి. ఎస్. — సికింద్రాబాదు

7–2–82 డక్కన్ క్రానికల్‌లో వి.బి. రావు చాలా అద్భుతంగా రాశారు. కాని పేరు 'ఇన్‌సిపిడ్'గా వుందన్నారు. చాలా అన్యాయం. సమాధాన మివ్వండి.

★ బాగుంది. అందరూ చెప్పడమేగాని నేనా వ్యాసం చూడలేదే ! ఏమని సమాధానం ఇవ్వను. అయినా వ్యక్తిగత అభిప్రాయ ప్రకటనని తప్పగా తీసుకోడం — స్పోర్టివ్ స్పిరిటే లేకపోవడం అనిపించుకోదూ ?

### వి. ఎస్. బి. — హైదరాబాదు

మీ సమకాలీన రచయిత్రీమణులలో పరస్పర అవగాహన సమైక్యతా భావం లోపించినట్లు వివిధ స్టేట్‌మెంట్ల కామెంట్ల ద్వారా స్పష్టమౌతోంది. ఎందుచేత ?

★ రచన — ఒంటరి పని. దానిలో ఒకరితో అవగాహన, సమైక్యత దేనికి? వ్యక్తులుగా స్నేహంగా వున్నవాళ్ళు రచయితలుగా చుక్కెదురుగా వుండడం — మామూలే. నా ఛాందసపు నమ్మకాన్ని చెప్పే హక్కు నాకు వుంది. అలాగే అభ్యుదయ భావ ప్రదర్శన చేసే హక్కు అవతలివారికీ వుంది. దీట్లో — పేచీ ఎక్కడొస్తోందంటే — నా హక్కు నేను ప్రదర్శించకుండా వుండకపోవడంతో !! రచనకీ ఆడతనానికీ ముడిపెట్టే — మీలాంటివాళ్ళు మురిసిపోవడం అనవసరం.

### వెంకట్ — ఉరవకొండ

పూర్వకాలంలో దొంగతనం చేస్తే మెడకు గుదిబండ తగిలించేవారట — మరి యువతుల హృదయాలను దొంగిలిస్తే ?

★ పుస్తె కట్టించేస్తారు.

### కె. జి. కె. — కుప్పం

ఈ సృష్టిలో అన్ని కష్టాలకు ఏకైక కారణం ?

★ ఆశ. అత్యాశ.

ఎటూ తోచని స్థితి. పొరపాటున పిల్లలు విరిచేస్తే పెద్దలకు శిక్షా ? సభ్యత మాటేమిటి? ఇంతకు ముందు ఆమెను సమర్థించాడే ! గిరి తన స్నేహితుడి దగ్గర నష్టపరిహారం పుచ్చుకోలేదు. తనెలా పుచ్చుకుంటాడు ?

''గిరీ ! పిల్లలు అజాగ్రత్త వలన విరిచినదానికి నీవు నష్టపరిహారం చెల్లిస్తావా ? నేనంతకక్కుర్తి వాడినా ?'' అన్నాడు భారమైన గుండెలతో.

మరునాడు వాన వెలిసిపోయింది. అంటే అతిథులు వెళ్ళిపోయారు ఆ గాలీవానావలన కలిగిన హానిని అంచనా వేసుకున్నాడు.

విరిగిపోయిన రేడియో ఖరీదు అయిదు వందలు. కిరాణా దుకాణంలో బాకీ రెండు వందల పాతిక. పాలవాడికి అరవై. లాండ్రీవాడికి పాతిక. సినీమాలకు షికార్లకు అయిదు వందలు. చిల్లర ఖర్చులు నూటపాతిక.

ఈ లోటును భర్తీ చేయడానికి అదనంగా భార్యను ఎన్నాళ్ళు పుట్టింటిలో వుంచాలి ?

* * *



## స్టార్ట్ ఇమ్మీడియట్లీ...!

వెంకటాచలంమీద చెప్పలేనంత కోపం వచ్చింది. తాళం వేసి వాడింటికి వెళ్ళాడు.

''చలం ! నీవు నీ భార్యను పుట్టింటికి పంపి ఆదా చేసి నిజంగా టీ. వి. కొన్నావా ?'' అన్నాడు.

ఆ ప్రశ్న విని వెంకటాచలం ఆశ్చర్యపోయాడు.

'నీకెందుకా అనుమానం ? నీతో అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకేమిటి ?''

''ఏదిరా ఆ టీ. వి. ? ఏదిరా ఆ సోఫా, ఆ అల్మారా ?''

''ఇదా నీ అనుమానం. అవన్నీ మా అత్తవారింటిలో వున్నాయి. ఇదిగో ఇక్కడ ఈ మడత మంచం, నాలుగు సిల్వరు గిన్నెలు, ఈ కుండా... సంసారం అంతా ఇక్కడే వుంటే మనం ఏం ఆదా చేస్తాం ? ఈ నగరంలో వచ్చేపోయే చుట్టాలకు కొదువా ? వాళ్ళే మన ఇల్లు గుల్ల చేస్తారు. చూడు, ఇల్లు ఇలా వుంటే ఎవరూ ఒక్క పూట వుండరు. సరికదా కాఫీ అయినా ఆశించరు.'' అన్నాడు చిద్విలాసంగా.

వెంకటాచలం జవాబుతో జ్ఞానోదయమైంది.

పులినిచూసి నక్కలా వాతలు పెట్టుకున్నందుకు బాధపడ్డాడు. వెంటనే భార్యకు వచ్చివేయమని వుత్తరం రాయాలనుకున్నాడు.

రామనాథం ఇంటికి వచ్చేసరికి పోష్టమేను పడేసిన వుత్తరం కనుపించింది

'ఆదివారం మెయిల్‌లో సకుటుంబంగా వస్తున్నాము. ఊరుకొత్త, ఇల్లు తెలియదు. స్టేషనుకి రావలసింది. లేకపోతే యిబ్బంది పడిపోతాము' ఉత్తరం సారాంశం అది. వ్రాసినది తన చిన్నాన్నగారి అల్లుడి బావమరిది.

ఆదివారం ఇంకా నాలుగురోజులుంది. తను భార్యకు వుత్తరం రాస్తే అది ఆమెకు చేరి బయలుదేరి రావడానికి వ్యవధి చాలదు. అందుకే అతను టెలిగ్రాం ఇవ్వడానికి పోష్టాఫీసుకి వెళ్ళాడు.

టెలిగ్రాం ఏమని ఇచ్చివుంటాడో వూహించుకోండి ... ★